W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-7-2025



# ఏదులాపురం, చెగోమ్మ సొసైటీ చైర్మన్లు సస్పెండ్

03

## అవినీతి ఆరోపణలపై రాష్ట్ర సహకార శాఖ కఠిన చర్య

ఖమ్మం, మహా: ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్, చెగోమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను లను సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర సహకార శాఖ కార్యదర్శి రఘునందన్ రావు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.



04

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.



07

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు

మాది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన తుమ్మల మాట్లాడుతూ, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా, పూర్వ వైభవం తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానంను అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగింది.



# ఆంధ్రాలో.. అడుగుపెడితే అంతు చూస్తాం

08

తెలంగాణా ఏర్పడిన తర్వాత, ఆంధ్ర లోని కొందరు ప్రజా ప్రతినిధులు అండ చూసుకుని కౌలు చెల్లించడంలేదు సరికదా... ఆ భూములు మావే అంటూ తిరగపడుతున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకో బోయిన అధికారులపై దాడులు చేసి భయ భ్రాంతులకు గురి చేశారు. ఈ భూమి విషయంలో ఆంధ్ర, తెలంగాణా హైకోర్టు లు రామాలయానికి అనుకూలంగా తీర్పు ఇచ్చాయి. ఇప్పటికి రామాలయం పేరుతోనే పట్టా పాస్ పుస్తకాలు ఉన్నాయి.

## రామాలయం అధికారులకు

## పురుషోత్తమపట్నం భూముల ఆక్రమణ దారుల బెదిరింపులు

మహా, భద్రాచలం

రామాలయం భూమిలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోబోయిన అధికారులను ఆక్రమణ దారులు అడ్డుకోవడమే కాకుండా... ఆంధ్రలో అడుగుపెడితే అంతు చూస్తామని బెదిరించారని ఆలయ అధికారులు వాపోయారు. ఈ మేరకు సోమవారం రామాలయం అధికారులు ఒక వీడియో విడుదల చేశారు. తెలంగాణా ఏర్పడినప్పుడు రాష్ట్ర విభజనలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం తెలంగాణాలో, రామాలయం భూములు ఆంధ్రలో ఉండిపోయాయు. భద్రాచలం శివారు, ఆంధ్ర రాష్ట్రం పురుషోత్తమ పట్నంలో రామాలాయానికి చెందిన భూమి 889.50 ఎకరాలు వుంది. తెలంగాణా ఏర్పడక ముందు ఈ భూములు సాగు చేస్తున్న రైతులు ప్రతి సంవత్సరం కౌలు చెల్లించేవారు.

ఆంధ్రకు చెందిన రెవిన్యూ, పోలీస్ అధికారులు సహకరించడంలేదని, సోమవారం ఆలయ భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని సమాచారం అందడంతో అక్కడకు వెళ్లిన తమను ఆంధ్రకు వస్తే అంతు చూస్తామని ఆక్రమణకు పాల్పడిన వారు బెడ(దిరించారని అక్కడే ఉన్న ఆంధ్ర పోలీసులు, రెవిన్యూ అధికారులు వారిని అడ్డుకోలేదని ఏ ఈ ఓ భవాని రామకృష్ణ, ఈ ఈ రవీందర్, సూపెరనెంట్ కత్తి శ్రీను తెలిపారు.